


# పాకనితీగ

వాసినేడు సాంబశివరావు

"వాడి 'షేప్' మార్చేశానురా!"— పబ్లిక్ ప్రాసిక్యూటరుగారి పిల్లలు రోజూ బడికి ఆ దారినే వెళ్తుంటారు మరి అది వాళ్ళనాన్నగారి ఉద్యోగప్రభావమో, యేమోగాని వాళ్ళు మాట్లాడుకునే మాటలెప్పుడూ అట్లాగే ఉంటాయి పిల్లలు నలుగురూ ఒకే పోలిక అంతా సైజు వారీగా ఒకేరకం చొక్కాలూ లాగులూ వేసుకుని వెళ్తుంటారు

ఆ షేప్ మార్చానన్న కుర్రవాణ్ణి ఆరోజున పిలిచి నీ పేరేమిటంటే 'గాంధి'—అన్నాడతను గాంధి గారుకూడా దేశంయొక్క 'షేప్' మార్చాలని ప్రయత్నించాడు కానీ—

శనివారం సాయంత్రం— బాగా చీకటి పడ్డది— భట్ హోటల్ వెనుక సందుగుండా వెళ్తుంటే—అది సానివాడ— ఎవరో తలుపు కొడుతున్నారు, పేరున పిలుస్తున్నారు 'ఫో! పోణికావెదు, ఫో'—మంటున్నది శరీరాన్ని అమ్మకానికి సిద్ధం చేసిన ఒక పడతి ఆ బజారుగుండానే ఒకరోజు సాయంత్రం—సుమారు నాల్గుగంటలవేళ— వెళ్తుంటే— ఒక తీయని గొంతు— ఆ బజారులో అంతతీయని గొంతు ఎందుకున్నదో?—'అబ్బాయ్' అని పిలిచింది గొంతు తీయగాఉన్నా పిలుపసహ్యంగా ఉన్నది దూరంగా పరుగెత్తాలనిపించింది బెదురుగాపోతుంటే మరొకతె యెవరో— మల్లెపూలు మాలగా గుచ్చుకుంటున్నది నావైపు చూసిందో ఏమో, పూలు క్రిందపారబోసుకున్నది 'నిన్ను చూస్తుంటే పూలు కిందపోయినయబ్బాయ్!' అన్నది ఆ వయ్యారం చీదర కలిగించింది కాని ఆ పలుకుల్లో యేదో శృంగారం వినిపించింది అనవచ్చో అనకూడదో తెలియకుండానే, అయ్యో! పాపం—అని ఒకపావలా ఆమె దగ్గరకు విసరివేసి పరుగెత్తాడు తాను వళ్ళంతా చెమట పోసింది. ఆనాటి ఆ సంఘటన మనసులో చాలాకాలం నిలిచింది దానిని గురించి యేదో ఆలోచన! అది రూపంలేని ఒక భావంలో మాత్రమే నిలిచిపోయింది

శివం వారి వీధిచివర— తొడ్డ్లానుకుని— ఒక ప్రక్క వర్కుషాపులో మిషనుల రణగొణధ్వని— మరొకప్రక్క— వీధికుళాయివద్ద గోల— అటు ప్రక్క మేదరపని వాళ్ళసందడి— ఇటుప్రక్కయిల్లు —అయింటి నానుకుని ప్రవహిస్తున్న మురికి కాలువ — ఆయింటిలో నిండునెలలతో ఒక నెలత—ఆమె శరీరాన్ని కప్పలేకపోతున్న ఆ చినుగుల చీర— అసుర సంధ్యవేళ—ఆమె భర్త తప్పత్రాగివచ్చాడు— ఒళ్ళు తెలియడంలేదు వాల్చిఉన్న మంచం మీదకు వాలాడతను ఒంటిమీద బట్ట—పట్టు తప్పిన అంగకాల మాదిరిగా ఉన్నది ఆబట్ట సవరిస్తూ ఆయిల్లాలు భర్తనడుగుతున్నది— 'డబ్బులెక్కడేయ్?'—అని పాపం!

శేషగిరి సందులు గొందులు తిరిగి పోతున్నాడు. అతడు సరదాగా స్నేహితుల వెంటవెళ్ళి 'బార్'లో కొద్దిగా మద్యం పుచ్చుకున్నాడు ఆ స్నేహితులు అక్కడిదాకావచ్చి అతన్ని వదలి వెళ్ళిపోయారు పోతూ పోతూ 'యేం ఖరవాలె'చన్నట్లు తీలిగా బుజం వంచి

నవ్వి వెళ్లిపోయేారు మనిషి మానసికంగా బల హీనుడు అందువల్ల క్రమంగా పట్టుతప్పుతున్న తన శరీరాన్ని గురించి వాళ్లకు చెప్పడానికి సిగ్గు పడ్డాడతను

అతనలా దారిన తూలుతూ వెళ్తున్నాడు పూర్తిగా అవశంకాని స్థితి మరపు క్రమ్ముక వస్తున్నది కళ్లు మూతలు పడుతున్నాయి శక్తినంతాకూడగట్టుకుని, తప్పుచేసిన వానిలా, తలవంచుకుని పోతున్నాడతడు అతని మనోఫలకంమ్మీద యేవో చెరిగిపోని అను భూతులు చిత్రాల్లా కదిలిపోతున్నాయి జీవితమంతా అనుభూతుల మయం మనిషి ననుసరించి ఆ అను భూతులు అతని జీవితంలో నిలుస్తాయి, ఆలంబనాన్న నుసరించి తీగె ప్రాకినట్లు.

పార్వతీపురంలో స్వాములవారు వసంత నవ రాత్రులు శారదాపూజ నిర్వహిస్తున్నారు ఆరోజు ఆదివారంకావడం వల్ల చాలామంది వచ్చారక్కడకు స్వామివారు తదేక నిష్ఠతో పూజాదికం కావిస్తున్నారు ఇద్దరు వ్యాపారస్తులు స్వామివారి పూజను గురించి మాట్లాడుకుంటున్నారు అందులో లావుగాపొట్టిగా ఉన్న అతనంటున్నాడు— బేరం బాగా ఉంటే మనం కదలకుండా యెట్లా కూర్చుంటామో స్వామివారట్లా కూర్చున్నారు!''

నవ్వు వచ్చింది అవతల మేడమీద బాలస్వామి వారున్నారు చాలామంది అక్కడకు కూడా వెళ్లి వస్తున్నారు ఆస్వామివారిముఖాన యెప్పుడూ పసి నవ్వులు వెలుగుతుంటాయి ఎవరో ఒక కుటుంబిని స్వామివారికి కాషాయ వస్త్రాలు, భిక్షా తీసికొని వచ్చింది స్వామివారవి గ్రహించి అనుగ్రహించారు ఆమె స్వామివారిని ఆ శాటిని ధరించవలసినదిగా కోరింది వెంటనే వారు శాటిని భుజాలపై కప్పు కున్నారు అదిచూసి ఆమె—వో!— ఆ స్థితి వర్ణనా తీతము ఆమె కనులనుండి ఆనంద్రాశువులు! ఆమె ఆత్మ మాటలాడుతున్నది కాబోలు—ఆ పెదవులు వణకుతున్నవి ఆ వణకుతున్న పెదవులనుండి శాంత వాహినివలె ఆనందం— అది ఒక దివ్యమైన సన్ని వేశం! అది దివ్యమైన వేళ! నియతిలేని కాలానికి నియతమైన దివ్యత్వం అది చైతన్యం—అది ఆనందం!

అతనికేదో ఒక భయంకర తరంగం గట్టిగా వచ్చి తగిలినట్లైంది కానీ అతని మానసిక స్థితి మృత్యు స్థితి సమీపంలో ఉన్నది ఇది 'ఇది'యని విచికిత్స చేయలేని పరిస్థితి

చంద్రుడు కొత్త కాపురాన్ని సర్దుకుంటువ్నాడు అప్పుడే గృహప్రవేశం చేసినట్లు చుక్కలు బడలికగా కూర్చున్నాయి మసకచీకటి— యిరుకు సందు ఆ సందు చివరనే శేషగిరి యిల్లు—పెద్ద మేడ!

ఎవరో పిలిచారతన్ని అతని పరిస్థితి వాళ్లకు తెలియదు

డబ్బుదాచిన యినపెట్టెలా ఉన్నదామేడ డబ్బు లేని యినప్పెట్టెల్లాంటి కొన్ని కుటుంబాలందులో కాపురముంటున్నాయి

ఇంటికి చేరామన్న ధైర్యం అతనికి కొంతశక్తి నిచ్చింది ఆశక్తితో నిర్భయంగా అతడు మేడ యెక్కాడు గదిలోకి వెళ్లి వాల్చిఉన్న మంచం మీద వాలాడు.

వంటమనిషికి మాట్లాడే ధైర్యం లేదు హాస్పి టలు నుండి అపర్ణయింకా రాలేదు ఆమె ఆట్లాగే వసారాలో గోడకానుకుని కూర్చుండి కునికిపాట్లు పడుతున్నది

అపర్ణ అప్పుడే వచ్చింది ఇల్లు మత్తుమందు పుచ్చుకున్న రోగిలా ఉంది భర్తనులేపడానికి మనస్క రించలేదామెకు పైగా నిద్ర చెడగొట్టావంటారు అంతచదువుకుని శేషగిరి నిర్వాపారి నిర్వ్యవసాయుడు తరగని ఆస్తి ఉన్నది క్లబ్బులు, సినిమాలు, స్నేహి తులు—యివి అతనికి కాలక్షేపాలు

వంటమనిషిని లేపి, స్నానం చేసి—భోజనానికి కూర్చునేముందు మళ్లీ ఒకసారి భర్తగదిలోకి వెళ్లిందపర్ణ

నిస్సంగునివలె, నిర్లిప్తునివలె ఆయన నిద్రలో ఉన్నారు అపర్ణ నిట్టూర్చింది వెళ్లిభోజనం ముగించుకునివచ్చి, గదిలో లైటువేసి—యేదో పుస్తకం చూస్తూ కూర్చున్నది

అతనికి మెలకువ రాలేదు

మంచంమీద ప్రక్క వాల్చలేదు చివరకి దిండైనాలేదు ఇంత అలసట యేమిటోనను కున్నది అపర్ణ

దిండు తెచ్చి తలక్రింద అమర్చింది

ఆయనకు మెలుకువ రాలేదు వంటమనిషివెళ్లి పోయింది

అతని ప్రక్కన ఒత్తిగిలి పండుకున్నది అపర్ణ అతని ముఖాన్ని తనవైపుకు త్రిప్పుకున్నది ఏదో ఒక వింత వాసన గుప్పున తగిలింది ఆవాస నను గుర్తుపట్టేందుకు ఆమెకు యెంతో సేపు పట్టలేదు

గదిలో లైటు ఆరిపోయింది

* * *

'ఏమండీ పరధ్యానంగా ఉన్నారేం?'

అపర్ణకా పిలుపు వినిపించలేదు

సంధ్యవేళ వింత వెలుగులు ఆసుపత్రికిరంగులు వేస్తున్నవి

కృష్ణమోహన్ మళ్లీ పిలిచాడు.

''ఊ——''

''నేను బయటకు వెళ్తున్నాను కాస్త వార్డు చూస్తుంటారుగా!''

''ఆ——'' ఆయన వెళ్ళిపోయాడు

రోగం లాంటి చీకటి ఆసుపత్రి వరాలకెక్కు తున్నది

అవుషధాల దీపాలను వెలిగిస్తున్నారు నర్సులు అలిసిపోయినట్లున్నయ్ ఆలైట్లు

''సిస్టర్! నాకు మందియ్యలేదేం?''

'''ఊ ! నీకు మందియ్యాలా? బలేవాడివే—అరవ కుండా పడుకో!''

''సిస్టర్! ఈవారం సీరియల్ చాలా బాగా ఉంది''

''ఇంకా చదవలేదు ''

''సిస్టర్! కాస్త బయటకు వెళ్లివస్తాను.''

''అసిస్టెంటున్నారు చెప్పి వెళ్లండి ''

''సిస్టర్! కాస్త అటు వెళ్లివస్తాను ''

''త్వరగా రావాలి!''

''ఊఁ ఊఁ ఊఁ ఊఁ.....''

''ఊరుకో రామయ్యా, యేడవకూ నీకు మాటలు వస్తయ్‌లే!''

.......

''అమ్మో! ఇక అంతా వెళ్లిపోవాలి! సుబ్బయ్యా! అందరినీ బయటకు పంపించేయ్ ''

''మాడమ్! నెం 12 బెడ్— ఇంజెక్షన్‌యివ్వాలి ఇస్తారా?'' తననుద్దేశించిన ఆపిలుపులు అపర్ణకు వినిపించలేదు

నర్సు దగ్గరకు వచ్చి మళ్లీ అడిగింది.

''ఆ—!''

నర్సు వినుకున్నది యాంత్రికంగా వెళ్లి ఇంజె క్షన్ యిచ్చి వచ్చిందపర్ణ

''డాక్టర్! నెం 9 కి ఆక్సిజన్ యివ్వమంటారా?''

బాగా చీకటి పడింది

అపర్ణమనస్సు ఆలోచనలతో బాగా అలసి పోయింది

తనవివాహం నిశ్చయమైనప్పుడు నిజంగా తానెంతో అదృష్టవంతురాలనుకున్నది తనకుకావల సిన తోడు, తనకు లేని కలిమి, తను పొందగలనను కొని సుఖం—అన్నీ తనకు కరతలామలకములుగా కనుపించినవి

'సంపెగ బోలు నీ స్వాంతమ్ము గురిలించి షట్పద దూరమ్ము సాగగలను'—అని సీతాదేవి అన్నట్లు తను మెడిసిన్ చదివినన్నాళ్లు తనకోసం యెన్నో నియమాలను పాటించారు ఒక్కొక్క సారి తను అనుకొనేది— తనలో దురహంకారము ప్రబలు తున్నదేమోనని మరి తానెంత? తనకు సమాన ప్రతిపత్తి నొసగి, తన నింటికి యజమాను రాలిని చేసి, తను ఊహించని తను కోరలేని అంతస్తు లను నిర్మించారు ఆ అంతస్తులను తేలికగా అధిగమించింది తాను

అలిసిపోయిన ఆమె కుర్చీలో అలాగే నిదుర కొదిగింది

నర్సులామెను చూసి ముఖాలు చూసుకున్నారు

* * *

శేషగిరి అపర్ణకోసం హాస్పిటల్‌కు వచ్చాడు.

మధ్యాహ్నం రెండు గంటలవుతుంది

నర్సులు తమ తమ పనుల్లో నిమగ్నులైఉన్నారు.

వార్డునానుకొని ఉన్న ఆఫీసురూములో కృష్ణ మోహను, అపర్ణ ఉన్నారు వాళ్లేవో సరదా కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు మూడవ అంతస్తు కావడాన బాగా గాలి వస్తున్నది.

శేషగిరి ఆఫీసు గదివైపు నడిచాడు

కుర్చీలో కూర్చుని ఉన్నది అపర్ణ కుర్చీచేతుల మీద చేతులుంచి కృష్ణమోహన్ కబుర్లు చెపు తున్నాడు


అపర్ణను పిలిచాడు శేషగిరి ఆమె వెంటనే బయటకు వచ్చింది ఆమెతోబాటు కృష్ణమోహన్ బయటికి వచ్చి శేషగిరిని విష్ చేసి లోపలకి వెళ్లి పోయాడు

'ఏమిటి?'

''ఇదిగో యింటితాళం చేతులు నేను స్నేహి తులతో శ్రీశైలం వెళ్తున్నాను''.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరముల నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటడ్
మదరాసు 17

SPECIAL TREATMENT
Licenced under M & T P.
Act — Rule (83)
వీర్యస్తంభనము - నరాల బలహీనత
పోవు మంచిశక్తి కల్గుటకు పైకి మర్దనకు
తైలం 1 సీసా రూ 27/-. పైకం
ముందుగా పంపాలి
డా. రత్నం సన్స్. (Estd 1904)
అజంపురా రైల్వే వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్— 36 ఆం ప్ర.

రు. 20/-లకు ట్రాన్సిస్టర్

మా కో ఆపరే
టివ్ పద్ధతిపైన
రు 20/— లకే
రు 330/-విలువ
గల ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ పోర్టబుల్ ట్రాన్
సిస్టర్ను పొందండి మీ ఆర్డరు నేడే వ్రాయండి
CEYLON TRADERS
(WAP 22)
Post Box 1257, DELHI-6

పుస్తకములు
5 పుస్తకముల సెట్టు రు. 5-50
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం ఒక్కొక్క పుస్తకం రు 2/- పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS,
(WAT-7) Beat No 13 Aligarh.

# ప్రేమకని తీగె

"అదేమిటి? ఇంతహఠాత్ప్రయాణం?"

"ఏదో వాళ్ళు బయలుదేరుతున్నారు నాకుకూడా వెళ్దామని పించింది"

"నేను కూడా వస్తాను. శ్రీశైలం చూడలేదు"

"రాగలిగితే నాకేమీ అభ్యంతరంలేదు కాని నీ పొక్కడానికే అయిపోతావు వాళ్ల ఆడ వాళ్లెవరూ రావడంలేదు."

అతని కళ్లలోనికి చూసింది అపర్ణ

ఏదో లోలత్వం, మరేదో పట్టరానితనం— తన గుండె లింకా కొట్టుకుంటూనే ఉన్నాయి హాస్పిటల్లో వీళ్లంతా అతి చనువుగా మెలుగుతుంటారు తను యిందాక కుర్చీలో కూర్చున్నప్పటి పరిస్థితి చూసి ఆయనే మనుకున్నారో?

ఆరిపోయినట్లుండే ఆమె కన్నులు ఒక్కసారిగా ఆర్ద్రమయ్యైనవి

అతడు నవ్వాడు పట్టుకున్న చేతిని గట్టిగా నొక్కింది అపర్ణ యేదో జారిపోతున్న వస్తువును గట్టిగా పట్టుకున్నట్లు

"మరి వెళ్లిరానా?"

"మీ యిష్టం"

"ఎల్లుండి పాటికి వస్తాను శాస్త్రి కారులో వెళ్తున్నాం."

"మీ యిష్టం"

"అమ్మ వారికేం చెప్పమంటావు?"

"గుడికి వెళ్తారా?"

శేషగిరి తీక్షణంగా చూశాడామె వైపు ఆమె నవ్వింది.

"బట్టలేం తీసుకువెళ్తున్నారు?"

"నే నిట్లాగే వెళ్తున్నాను వాళ్లేవో తెస్తార్లే అవి సరిపెట్టుకుంటాను"

"మీరు మరీ యిట్లా అయిపోతున్నారే?"

"ఏం?"

"ఇట్లా విల్చుని యెంతసేపు మాట్లాడుకుంటాంగాని ఇంటికి వెళ్దాం పదండి!"

"నీవు డాక్టరు వన్న సంగతి మర్చిపోతున్నావు!"

"అంటే?"—కృష్ణమోహనుకు చెప్పి అపర్ణ బయటకు వచ్చింది

"శ్రీశైలం దేవుణ్ణి చూడడానికేనా మీరు వెళ్తున్నది?"— సూట్‌కేసులో బట్టలు సర్దుతూ అడిగిందామె చేపలు నీళ్లలో యీదినట్లుగా ఆమె కళ్ళు కదలినవి

"అంటే నీ ఉద్దేశ్యం?"

"వేరే యేమీలేదు"

"నీ అనుమానమేమిటో చెప్పరాదూ! డాక్టరు గదా! రోగికి పథ్యం పెట్టడానికి కూడా యిలాగే మొగమాట పడతావా?"

"మీరు చేసిన డాక్టరుని అయినా మాటి మాటికి 'డాక్టరువి, నీవు డాక్టరువి!' అని హెచ్చరిక చేస్తుంటారెందుకు? అది నాకు చాలా కష్టంగా ఉంటుంది. పైగా"

"పైగా.? అదేమిటపర్ణా? నీవు మాటకు మాట అంటుంటే నాకదేదో హాయిగా ఉంటుంది. అందుకని ఊరికే మాటలు పెంచుతాను తప్ప మరేమీ లేదు నీవు వేరే యేమీ అనుకోకు! మరి యీ రోగికి పథ్యమేమిటో చెప్పావు కాదు?"

"మీరు మొన్న శనివారంనాడు"

ఆమె నోటిని చేతితో మూసి గట్టిగా కౌగిలించుకున్నా డతడు

సగము సడలిన కౌగిలి! తదనుభూతి పారవశ్యాని కెగ్రబాకుతున్న రెండు కన్నుల చూపులు—ఆ అలజడికి వణకుతున్న రెండు పెదవులు— ఎగసి పడుతున్న వక్షోజాలు ఒకానొక వ్యవస్థను దాటి ఒయటకు రాలేని ఒక విచిత్ర ప్రకృతి! దానిని 'భీతి' అనీ, 'అబలత్వ'మనీ మరేమో అనీ— ఎవడెన్ని పేరుల హేళన చేసి మార్చ ప్రయత్నించినా, మారని, మారకూడని మనోహర ప్రవృత్తి అది సృష్టి అందం, ఆనందం

"ఇప్పుడు వాళ్ళు రావాలి!"

తనను తాను సంబాళించుకున్న దపర్ణ.

"వెళ్లిరండి!"

"తిరిగి వచ్చేటప్పుడు మీ వాళ్ల యింటికి వెళ్లిరమ్మంటావా?"

"మీ యిష్టం! వీళ్లందరితోనూ వెళ్తారా?"

"భోజనాలకేమీ వెళ్లంలే!"

"భోజనాలకని కాదు అయినా అమాత్రం పెట్టలేక పోరు"

"మరి?"

"ఏమో? మీ స్నేహితులంటే నాకు గౌరవం తగ్గిపోతున్నది"

"అబ్బే! అది మర్చిపో అపర్ణా!"

"మర్చిపో గలగాలి!"

పల్లానికి పారే నీటిలా ఆక్షణంలో అతని మనస్సు పశ్చాత్తాపాభి ముఖమైంది

"మరి మామయ్యగారి ఉత్తరం సంగతేం చేశారు? ఇక యిప్పుడిప్పుడే మామయ్యగారి దగ్గరకు వెళ్లి వచ్చే ప్రయత్నం యేమీలేదా? వెళ్తా వెళ్తా నంటున్నారు తప్ప రోజులు గడిచి పోతున్నాయి"— సంభాషణ మార్చ డానికి ప్రయత్నించిందామె

"సెలవు పెట్టి నీవటు వెళ్లరాదూ? అమ్మ కూడా రావడం లేదెందుకోమరి"— భయపడిన వాడు మాట్లాడినట్లుగా ఉంది

"బాగుంది నేను వెళ్లడం మీరు వెళ్లడం ఒక్కటేనా?"

బయట కారు హారన్ వినిపించింది

"సరే, వెళ్లొస్తాను, జాగ్రత్త!"

* * *

కోర్టు! పెద్దగా జనమేమీ లేరు శేషగిరి ముఖాన నెత్తురు చుక్కలేదు బోనులో నిలుచుని ఉన్నాడతడు అలడు కోర్టు వారికి సంజాయిషి చెప్పుకుంటున్నాడు

"జీవితంలో నిజమైన విషాదం కోర్టులో కనుపిస్తుం దన్నాడు అలెగ్జాండర్ డ్యూమాస్. నేను నా విషాదాన్ని మీ ముందు వెడల గ్రక్కుతాను

"నేను బాగానే చదువుకున్నాను. నాకు తలిదండ్రులు సంపాయించిన ఆస్తి చాలా ఉన్నది,

నేను వేరే సంపాయించవలసిన అవసరం లేనందున యేమీ ఉద్యోగం చేయడం లేదు. అపర్ణను నేను ప్రేమించి పెళ్లి చేసుకున్నాను ఆమె బీదకుటుంబంలో పుట్టింది హైస్కూల్లో చదువుకొనే రోజుల్లో ఆమెకు నా ప్రేమను వెల్లడించాను అందరు ఆడపిల్లలవలెగాక ఆమె యేదో నిరాశను, దైన్యాన్ని వెల్లడించింది కాని నే నామెను పెండ్లి చేసుకోవాలనుకున్నాను ఇందులో దురుద్దేశ్యమేమీ లేదు అతి బీదతనంలో పరమదైన్య స్థితిలో ఉన్న ఒక స్త్రీని చేరదీసి ఆమెకు భోగభాగ్యాలను సమకూరిస్తే నాతోబాటు ఆమె జీవితం కూడా సుఖమయమవుతుంది అంతేకాదు, ఆమెలో కలిగే మానసిక పరివర్తన, ఆమె వ్యక్తిత్వంలో వచ్చే మార్పు— ఇవి చూడడానికి వింతగా ఉంటాయి మీదుమిక్కిలి నాకు ఆమె మీద స్త్రీ పై పురుషుని కుండే ప్రేమకూడా ఉన్నది నా కోరిక ఫలించింది అపర్ణతో నా వివాహం జరిగింది.

"శొభనం నాటి రాత్రి— దంపతులుగా జీవిత ద్వారంలోనికి అడుగిడుతున్న ప్రథమవేళ అది

# ప్రకృతిగె

తెల్లని గ్లాస్కో చీర, పచ్చని వెడల్పాటి అంచు ఆ అంచుమీద వెన్నెల రాత్రి అడవి— అందులో లేళ్లు పరుగిడుతున్నవి జాకెట్టు కూడ గ్లాస్కోదే! నల్లని అంచు— ఆ చీకటిలో నవ్వుతున్నచంద్రుడు

"అపర్ణా! నిన్ను పట్టుదలతో పెండ్లి చేసుకున్నానని బాధపడుతున్నావా?" అని అడిగాను లేదన్నట్లుగా తల వూపింది 'తల వూపడం కాదు, మాటలతో చెప్పు!'— అని అడిగితే 'బాధపడడ మెందుకు యింతటి అదృష్టం లభించినప్పుడు?'— అన్నది 'ని కోరిక లేమిటి? ఆశలేమిటి? ఆశయా లేమిటి? ఇంకా చదువుకోవాలని ఉందా?'— ఏమేమిటో అడిగాను 'ఎట్లాగూ తీరదని తెలిసిన కోరిక— మెడిసిన్ చదువుకోవాలన్న కోరిక ఉన్న'దని చెప్పింది 'మరి యీ వెన్నెల! యీలేళ్ళు— వీటి సంగతేమిట'న్నాను ఆమె నవ్వి మవునం వహించింది.

"అపర్ణ మెడిసిన్ చదివింది ఆమెకూ నా తల్లిదండ్రులుగాని ఆమె తలిదండ్రులుగాని యెవ్వరూ అభ్యంతరం చెప్పలేదు ఆమె డాక్టరైంది ప్రైవేటుగా డిస్పెన్సరీ పెట్టమని ప్రోత్సహించాను. 'చాల్లెండి! ఎవరో మునీశ్వరుడు పిల్లిని పెంచిన కథ చెప్తారు చూడండి అట్లా అవుతుంది ఆ బాదరబందీ అంతా యెవరు పడ్తారు?'—అన్నది. జనరల్ హాస్పిటల్‌లో అసిస్టెంటుగా చేరింది

"ఇంత అయినా ఆమెలో పెద్ద మార్పేమీ రాలేదు ఆ భీతి, కాతరత్వమూ, ఆబలహీనత పోలేదు. తను యేదో నానుండి దూరమవుతున్నట్లుగా బాధపడేది

"కాలం గడిచిపోతున్నది ఇంగ్లీషులో సామెతొకటున్నది - 'సోమరిగా తిరిగే వాడిమనస్సులో దయ్యాలు పనిచేస్తుంటా'యని ఆవిధంగా నిర్వ్యాపారుడనైన నామనస్సులో విచిత్రమైన ఆలోచనలూ, కోరికలు పుడుతుండేవి మద్యం సేవించాలనీ, కారాకిల్లీనమలాలని, సినిమాకి పోవాలని—యీవిధంగా ఈ ప్రకృతి నేమంటారో నాకు తెలియదు దయచేసి మీరు నవ్వవద్దు!

"ఒకసారి స్నేహితులవెంట 'బార్'కు వెళ్లి మద్యం రుచిచూశాను అది తెలిసిన అపర్ణ నన్ను చాలా రోజుల వరకు క్షమించలేదు అంతేకాదు. ఆమెకై ఆమే యెంతో ఆవేదన పొంది హింస ననుభవించింది

"నేనెంతో బాధపడ్డాను, సిగ్గుపొందాను అపును అపర్ణ నాభార్య అన్న విషయాన్ని అవతలవుంచితే ఆమె ఒకస్త్రీ—తనవారని ఉన్నవాళ్లనందరినీ వదలుకుని నన్ను నమ్ముకుని వచ్చిన ఒకవ్యక్తి. ఆవ్యక్తిముందు నేను తుచ్ఛుడ నౌతున్నాననే ఒక 'కాంప్లెక్సు'.

"అది యెన్నాళ్లో లేదు అంతా మామూలుగా మారిపోయింది ఇక్కడ నేను కవిత్వం మాట్లాడుతున్నానని మీరు భావించవద్దు ఉన్నది ఉన్నట్లుగ చెప్పడం కవిత్వం కాదు ఇది నావేదన ఇందుకు అపర్ణ సాక్షి. కానీ అయ్యో! అపర్ణా! నేను పడుతున్న యీ హింసను చూడు!

"నీకు యెనలేని స్వాతంత్రాన్నిచ్చాను ఒకగొప్ప వ్యక్తిత్వాన్ని ద్దామని ప్రయత్నించాను మృత్యువులాంటి లేమిని నీవు మరచిపోయి కలిమిలో ఉత్సాహంగా ఉయ్యాల లూగుతావని ఆశించాను కాని నీవు నేను కోరినంతగా మారలేదు నీలోకొంత ధైర్యం ప్రవేశించింది కలిమిని అలంకరించుకోవడం నేర్చుకున్నావు నీవు నాకు సంతోషం కలిగింది. కానీ ఆ అబలాత్వమన్నది నీలోఅంతరించలేదు.

# మహీధరోక్తులు

## మహీధర నళినీమోహన్‌రావు



హేల రావణుండు కైలాసగిరి నెత్తె
శైవధనువు వెత్త జాలడాయె
ఇందులోన మోసమేమొకద్దనితోచు
హృదయవర్తి యీ మహీధరోక్తి.

"స్నేహం ఏర్పడడానికి ప్రకృతులొకటి కావలసిన అవసరంలేదు అంతేకాదు., విచిత్రప్రకృతి కల్గినవారితో సహవాసం చేస్తే అనేక వింత అనుభూతిని కలిగిస్తుంది డాక్టరువైనా నీవు 'బల హీనతత్వమా! నీవు ఆడదానివి'—అని షేక్స్పియరు అన్నట్లు ఉంటుందేమో నాకదొక ముచ్చటగా ఉండేది కానీ, కానీ;——అయ్యో అపర్ణా!

"నన్ను క్షమించ వలసినదిగా కోర్టువారిని కోరుతున్నాను పరిస్థితి నాకు ఉన్మాదాన్ని కలిగిస్తున్నది

"ఆదివారంనాడు సాయంత్రం భోజనం ముగించుకుని స్నేహితులెవరైనా కనిపిస్తారేమోనని 'ట్వైలైట్'సెంటరుకు వెళ్ళాను. అక్కడెవరూ కనుపించలేదు ఇంటికి తిరిగి వెళ్దామనుకున్నాను ఎలాగూ వెళ్తున్నాముకదా, వెళ్ళే దారిలోనే పండుకోవచ్చును —కారాకిళ్ళీ వేసుకుందామనిపించింది కిళ్ళీ వేసుకుని, రిక్షాయెక్కి యింటికి మరలాను రిక్షాలో ఉండగానే కళ్ళు తిరగడం, ఒళ్ళంతా చెమటపోయడం మొదలు పెట్టింది ఒళ్ళంతా యెక్కడికో తేలి పోతున్నది

"ఇల్లు చేరింది రిక్షా. రిక్షా దిగకముందే వాంతయింది నన్నుచూసి అపర్ణ గబగబా క్రిందికి దిగివచ్చింది ఎప్పుడూ లేనంతగా అలంకరించుకుని ఉన్నది అపర్ణ కానీ నేనో — నేను దౌర్భాగ్యుణ్ణి! నాజీవితం నవ్వులపాలైంది

నాపరిస్థితి చూసి సగం చచ్చిపోయిందపర్ణ.

"ఇదేమిటి?? ఇలా వణికిపోతున్నారేం?" ఆమె చూపుల్లో అప్రశ్నలున్నట్లు నాకనిపించింది కానీ ఆమె యేమీ మాట్లాడలేదు ఆరాత్రి నాకొక నరకంగా పరిణమించింది ఆలకు మించి అపర్ణని బాధపడుతోందని నేను ఊహించలేదు.

"తెల్లవారిలేచి చూస్తే—

"అపర్ణ చచ్చిపోయి ఉన్నది ఆమె ఆత్మహత్య చేసుకున్నది ముళ్లచెట్లువిూద ప్రాకేతీగె ఆముళ్లను తప్పుకుని ప్రాకుతుంది కానీ కథలాంటి జీవితానికి యీ ముగింపేమిటో నాకర్థం కావడంలేదు ఆమె ప్రాకని తీగె, నేను నిర్భాగ్యుణ్ణి"

కోర్టు పేలవంగా నవ్వింది ●



ఏనుగు తరవాత ఏనుగంత పెద్ద జంతువు రైనోసిరస్—అంటే ఖడ్గ మృగం, సుమారు అరు అడుగులఎత్తు 3, 4 టన్నుల బరువు ఉంటుంది ఇది అటు ఆఫ్రికాలోను, ఇటు ఇండియా, సుమత్రాలోను కనబడుతుంది.

ఖడ్గమృగం అంటే 'కొమ్ము' అందరికీ గుర్తుకువస్తుంది. నిజానికిది అన్ని కొమ్ములాంటిదికాదు, వెంట్రుకలు దట్టంగా కుదించుకుపోయి అలా ఏర్పడుతుంది. ఆఫ్రికాలోని వాటికి రెండుంటాయి ఒకటి ముందు ఒకటి వెనక ఇండియాలో వాటికి ఒకే ఒక కొమ్ము ఉంటుంది. అస్సాంలోని కజిరంగా అభయారణ్యంలో ఇది ఉంది.

ఈరోజుల్లో రైనోలసంఖ్య తగ్గిపోవడానికి ఈ కొమ్మే పరోక్షంగా కారణం వాటికేదో ప్రభావం ఉందని, అన్నిరకాల జబ్బులు నయం అవతాయనే నమ్మకం ప్రచారంలో ఉంది, అందుకే ఆ కొమ్ములకెంతో గిరాకీ దానికోసం దొంగతనంగా అభయారణ్యాల్లో వాటిని చంపేస్తారు—

రైనోచర్మం సెంటీమీటరు పైన దళసరిగా ఉంటుంది, ఇండియాలో వాటికి అవసరమైన దానికన్నా ఎక్కువ వైశాల్యం చర్మం ఉండడం వల్ల, మడతలుపడి కవచం మాదిరిగా ఉంటుంది—

ఖడ్గమృగానికి బుద్ధిబలం ఒకపాలు తక్కువే కొంతవరకు బాగావే విని పిస్తుంది. చెవులు నిక్కబొడిచి ఉంటాయి కనుపించేది తక్కువ కళ్ళు చాలా చిన్నవి అయితే వాసనవల్ల బాగా పసికడుతుంది పరుగులో తక్కువేం కాదు. అవసరమైతే గుర్రాన్ని చివ రంటా తరుముతుంది ఇంతకీ ఇది పక్కా శాకాహారి ఆకు అలములతోనే సర్దిపెట్టుకొంటుంది

రెండు మూడు ఏళ్లకొకసారి తల్లి ఒకపిల్లను కంటుంది పరిగెట్టేప్పుడు, చిత్రంగా రైనో తలకిందకు మూతినేలను అందినంతవరకు ఉంచుతుంది పిల్ల తోడుగాఉంటే, ఆపిల్లే ముందు ఉంటుంది. తల్లికొమ్మును పిల్ల శరీరానికి ఆనుస్తుంది ఆవిధంగా పిల్లకు దారిచూపిస్తుంది! రైనోను అంటిపెట్టుకొని పక్షులుంటాయి. శరీరంమీద పురుగుల్ని ఏరి తినేస్తాయి శత్రువులొస్తే అరిచి ఐద్ధంకరంగా పడి ఉన్న దీనిని హెచ్చరిస్తాయి.

—జమ్మి కోనేటిరావు